# అన్నమయ్య

- వేమూరి వేంకట రామనాధం.

శ్రీ వేమూరి వేంకట రామనాధంగారు
పద్యములతో
' పద కవితా పితామహుడు'
అన్నమయ్యను
ప్రస్తుతించిన వైనం

సీ. ఎన్ని గేయమ్ముల నిచ్చెనో, లెక్కకు
చేతికి చిక్కని సిరుల పోలె
కవితకు సంగీత ఘనతను కూర్చెనో
స్వరమున ధ్వనిరుచి చల్లనొక్కొ
భక్తిలో సాంఘిక ప్రగతి నిముడ్చెనో
అందరొక్కటె సామికని తెలిపెనొ
తన మేనె వేంకటేశుని చేర బోయెనో
ఆ విగ్రహమె లాగి అలరెనొక్కొ




గీ. "అన్నమే పరబ్రహ్మము" అన్న నుడికి
శ్వాస పీల్చెడు జీవదర్పణమువోలె
తిరుమలేశుని తన మాట తీరు జేసె
అన్నమాచార్యు డన్న మహా మనీషి.

గీ. తననె తుది పాదముగ చేసి కొనుచు నందె
తనివి శ్రీరామ భక్తుడౌ త్యాగరాజు
తిరుమలేశునె అంతిమచరణ సరణి
సన్నుతించుచు తనిసెను అన్నమయ్య.

గీ. నీరనిధిని తరంగముల్ కేరినట్లు
దెసల కొసలకు పవనముల్ కొసరినట్లు
అక్షరమునకు స్వరమున కన్నమయ్య
శాశ్వతత్వము నొసగెను స్వ రచనలను.